# ఆహార కల్తీ నివారణ కోసం విస్తృత తనిఖీలు నిర్వహించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్, బతుకమ్మ : ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ఈ దిశగా కల్తీ ఆహార పదార్థాలను నివారించేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఆహార కల్తీ నిరోధక శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హోటళ్ళు, రెస్టారెంట్లు, మాల్స్, టిఫిన్ సెంటర్స్, ఆహార పదార్థాల విక్రయశాలలు, దుకాణాలు తదితర వాటిని క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. ముఖ్యంగా అధిక జనాభా కలిగి ఉండే నిజామాబాద్ నగరంతో పాటు, బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో తనిఖీలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే రీతిలో కలుషిత ఆహార పదార్థాలను తయారుచేసే, విక్రయించే వారిని ఏమాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజన పదార్థాలలో కూడా కల్తీని నిరోధించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ఆదేశించారు. కల్తీ ఆహార పదార్థాలను గుర్తించిన సమయంలో వాటిని సీజ్ చేసి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపాలని, వాటి నివేదికల ఆధారంగా కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలు, వ్యాపార సంస్థలు తగిన అనుమతులు కలిగి ఉన్నాయా అన్నది పరిశీలిస్తూ, నిర్ణీత గడువును అనుసరిస్తూ వాటిని రెన్యువల్ చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఆహార కల్తీ గురించి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి దాడులు నిర్వహించాలన్నారు. పూర్తి పారద ర్శకంగా, ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారిణి సునీత తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

**కలెక్టర్‌కు బీజేపీ ఆధ్వర్యంలో వినతి**



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షాల వల్ల తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించాలని బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో లక్షల ఎకరాల్లో కోసిన వరి పంటను రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం, ప్రారంభమైన కేంద్రాల్లో కూడా వడ్ల కుప్పలు లేపకపోవడం వలన, ఇటీవలి భారీ వర్షాల కారణంగా రోడ్లపై, కల్లాల వద్ద ఉన్న ధాన్యం తడిసి నష్టపోయారని అన్నారు. ఫలితంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని మాయిశ్చర్ కంటెంట్ కారణంగా తిరస్కరించకుండా బాయిల్ రైస్ మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. రంగు మారిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కనీస మద్దతు ధర కు కొనుగోలు చేయాలని కోరారు. భవిష్యత్తులో అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను రక్షించేందుకు ప్రభుత్వం టార్పాలిన్లను ఉచితంగా లేదా సబ్సిడీతో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతంకర్ లక్ష్మి నారాయణ, నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, న్యాలం రాజు, పద్మరెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే సమావేశం



కామారెడ్డి, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, అన్ని శాఖల అధికారులతో సుదీర్ఘ చర్చల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులు,సమస్యలు, పేదలకు అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు. పనులు వేగవంతం చేయాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నది తన ఆశయం అని, దానికి అధికారులు అందరూ సహకరించి నిబద్ధతో పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో విద్యా, వైద్య వ్యవస్థలను మెరుగుపర్చాలని,దానికి అనుగుణంగా భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో రాజీపడబోమని తెలిపారు.

## మానవ అక్రమ రవాణా నిరోధకంపై అవగాహన



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ బృందం సిబ్బంది, ప్రెసిడెన్సీ హైస్కూల్ మోపాల్ , మోపాల్ పీఎస్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, కార్మిక అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, ఈవ్‌టీజింగ్, అవయవ సంరక్షణ, ఆశ్రయం, బాల్య వివాహాలు, పిల్లల లైంగిక వేధింపులు, సైబర్ స్టాకింగ్, సైబర్ బెదిరింపు, సైబర్ మోసాలు, అత్యవసర ప్రతిస్పందన మద్దతు వ్యవస్థ, మహిళా హెల్ప్ లైన్-1091/181/1098, చైల్డ్ హెల్ప్ లైన్, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ డయల్-1930 అత్యవసర కాంటాక్ట్ డయల్ 100,112 గురించి వివరించారు.

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలీ



బతుకమ్మ, ఏర్గట్ల: పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ గురువారం రోజున ఏర్గట్ల ఎస్సై రాజేశ్వర్ ఆధ్వర్యంలో మండలంలో గల యూత్ సభ్యులతో పెద్ద ఎత్తున పోలీస్ అమరులను స్మరించుకుంటూ నినాదాలు చేస్తూ క్యాండిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల ఎస్సై రాజేశ్వర్, పోలీస్ సిబ్బంది, మండల పరిధిలోనీ యువజన సంఘాల యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులు, ట్రావెల్ బస్సులు తనిఖీ



నిజామాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, సౌత్ రూరల్ సీ.ఐ సురేష్, ఆరవ టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకట్రావు, ఆర్టీవో అధికారులతో ఆరవ టౌన్ పరిధిలో గల డైరీ ఫార్మ్ కమాన్ వద్ద స్కూల్ బస్సులు, ట్రావెల్ బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియమాలను పాటించని తొమ్మిది బస్సుల మీద రూ.52,900 జరిమానా, ఒక స్కూల్ బస్సును సీజ్ చేశారు. ఈ తనిఖీలలో బస్సులలో ఎమర్జెన్సీ డోర్లు సరిగా పనిచేయకపోవడం, అగ్నిమాపక నిరోధక పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లేకపోవడం, సరియైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం గమనించారు. ప్రతి స్కూల్ బస్సు, ట్రావెల్ బస్సులు ప్రమాదం జరగకుండా, ప్రమాద బారిన పడితే ప్రయాణికులు రక్షించడం కోసం కావలసిన వస్తువులు, అత్యవసర ద్వారం గుండా బయటకు వెళ్లే విధంగా సౌకర్యాలు కలిగి ఉండాలని సూచించారు. లేనియెడల నియమాలు పాటించని బస్సుల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏసిపి మస్తాన్ అలీ హెచ్చరించారు.

## సంజయ్‌ను సత్కరించిన బొబ్బిలి వీధి యువకులు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ధర్మపురి సంజయ్‌ను బొబ్బిలి వీధి యువకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని ఎల్లమ్మగుట్ట బొబ్బిలి వీధి మున్నూరు కాపు సంఘం యువకులు గురువారం బొబ్బిలి వీనిష్ (బిట్టు) ఆధ్వర్యంలో ధర్మపురి సంజయ్ స్వగృహంలో సంజయ్ ను శాలు వా, పూలమాలతో సత్కరించారు. సంజయ్ ను కలిసిన వారిలో బొబ్బిలి మహేష్, బొబ్బిలి మధుమోహన్, బొబ్బిలి అఖిలేష్,బొబ్బిలి నిఖిల్ లు కలిశారు.

## పత్తి జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**జిల్లా మార్కెటింగ్ అధికార పి.రమ్య**



కామారెడ్డి, బతుకమ్మ: వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్నూర్ జిల్లా కామారెడ్డి ఆధీనంలో 7 జీన్నింగ్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా నోటిఫికేషన్ వేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారిని పి రమ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా సీసీఐ వారి ఎల్ 1, ప్రకారం ఒక మిల్లు కెపాసిటీ వరకు ఆ మిల్లు మాత్రమే కనబడుతు ందన్నారు. అక్కడికి తీసుకొని వెళ్లవలసి ఉంటుందన్నారు. సీసీఐ ద్వారా పత్తిని అమ్మకమునకు తీసుకొని వచ్చే రైతులు, పత్తి యొక్క తేమ 8 శాతం నుంచి 12 శాతంకు మించి ఉండరాదన్నారు. పత్తి యొక్క పింజ రకాన్ని బట్టి 50 తేమ శాతాన్ని బట్టి 81, 82 రేటు తగ్గుతుందన్నారు.

## దొంగతనం కేసులో ఒకరికి ఆరు నెలల జైలు



కామారెడ్డి, బతుకమ్మ : దొంగతనం కేసులో నిందింతునికి కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డి పేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన సిద్దగారి పర్వయ్య తన వ్యవసాయ భూమి అమ్మి అందిన మొత్తంలో నుంచి రూ.1,40,000 తన ఇంట్లోని బీరువాలో ఉంచాడు. తన అత్త గారి అనారోగ్యం కారణంగా కుటుంబ సభ్యులతో కలిసి 2020 సెప్టెంబర్ 22న ఇంటికి తాళం వేసి వెళ్లాడు. తిరిగి 2020 సెప్టెంబర్ 24న వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి, బీరువా తెరిచి అందులో ఉన్న డబ్బును గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. దీంతో 2020 సెప్టెంబర్ 25న నాగిరెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా కాలనీవాసులను విచారించినా ఎలాంటి ఆధారాలు లభించ లేదు. చుట్టు పక్కల సీసీ కెమెరాలను పరిశీలించగా ఫిర్యాదు దారుని ఇంటి పక్కన నివసించే పాత నేరస్తుడు అయిన పట్నం సాయిలు పై అనుమానం వచ్చి విచారించగా డబ్బు తానే దొంగిలిచినట్లు ఒప్ప కున్నాడు. దీంతో నిందితుడిని కోర్టులో ఎల్లారెడ్డి జ్యూడి షియ ల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.సుష్మ నిందితునికి ఆరునెలల జైలు శిక్ష విధించారు.

## వరి కొనుగోలు కేంద్రం పరిశీలించిన సబ్ కలెక్టర్ వికాస్ మహాతో



బతుకమ్మ, బోధన్: బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ గురువారం బోధన్ మండలంలోని పెంట కలాన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ంను సందర్శించి, రైతులతో వరి కొనుగోలు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సబ్ కలెక్టర్ కి వివరాలు అందిస్తూ, ఇప్పటివరకు 127 లారీలు రైస్‌మిల్లులకు తరలించగా, 127 లారీలు మిల్లుల్లో దిగ్వజ్జం చేయబడ్డాయని, అలాగే 113 బిల్లులు సిస్టంలో నమోదు చేయబడ్డాయని తెలిపారు.

## డీఐపీసీ అధికారులతో కలెక్టర్ సమీక్ష



కామారెడ్డి, బతుకమ్మ : గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఐపిసి యొక్క ఛైర్మన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ డిఐపిసి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ - ఐ పాస్ ఆన్లైన్ మొత్తం దరఖాస్తులు (1511) దానిలో (1462) పరిశీలన (1462) ఆమోదం పొందినవి , (205) వివిధ కారణాల వలన తిరస్కరించబడినవి. టీ - ప్రయిడ్ స్కీమ్ ఎస్సిపి కింద ఎజెండా అంశాలను చర్చించారు. దరఖాస్తులు మంజూరైన పెట్టుబడి రాయితీ రూ.8,93,203/- (ఎనిమిది లక్షల తొంబై మూడు వేళా రెండు వందల మూడు రూపాయలు మాత్రమే) డీఎస్పీ (04) మంజూరైన దరఖాస్తులు పెట్టుబడి సబ్సిడీ మొత్తం రూ.13,20,872/- (పదమూడు లక్షల ఇరవై వేళా ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే). మంజూరి చేయబడినవి.